



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
గురువారం | 23 అక్టోబర్ 2025

# మేము తోడుంటాం

## సమస్య మీది,, పరిష్కారం మాది,,



### -సమస్య పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం,,

✻ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

✻ రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,మేజర్ న్యూస్:

సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికి మేము తోడుంటాం అని,సమస్య మీది పరిష్కారం మాది అనే నినాదంతో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట టీడీపీ కార్యాలయం లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రజలు తమ సమస్యలను ప్రజా దర్బార్లో చమర్తి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సమస్యలపై అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలని, సమయం తీసుకునే సమస్యలను చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజా దర్బార్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు.ప్రతి కార్యకర్త ,నాయకుడు ప్రజా సమస్యల పై అవగాహన పెంచుకొని,వారి పరిష్కారం కోసం కృషి చెయ్యాలని,ఎంత మందికి మనం మంచి చేస్తే అంత మంది మనకు తోడు ఉంటారని, అధికారులు కూడా ప్రజా సమస్యలపై వేగంగా స్పందించాలని,ప్రజలను కార్యాలయాల మిగతా 2లో





# నిర్లక్ష్యమా,,, అవకాశవాదమా,,,

-అధికారులకు ఏమి పట్టదా? -నిధులు వృథా అవుతున్న నిద్రపోతున్నారా?

-విద్యార్థుల బాధలు పట్టవా? -రాష్ట్ర స్థాయి అవార్డ్ అందుకున్న తిప్పలు తప్పవా?

-పుల్లంపేట బాలుర వసతి గృహం అభివృద్ధి పట్టదా?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఆ వసతి గృహానికి ఆ నిధులను ఖర్చుపెట్టి అభివృద్ధి చేసే ఉద్దేశం అటు అధికారులకు కానీ, ఇటు నాయకులు కానీ లేనట్లుంది. అందుకే దాదాపు 90 లక్షలకు పైగా నిధులు ఉన్న టెండర్లు పిలిచి అభివృద్ధి మిగతా 2లో

## నాయకత్వ లక్షణాలు

# క్షత్రియుల డీఎన్ఏలోనే ఉంది

క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనంతో తిరుగులేని శక్తిగా మారుదాం

నవంబర్ 9న ప్రతి క్షత్రియ కుటుంబం వనభోజనాలకు హాజరు కావాలి,,,

రాయలసీమలో నిర్ణయాత్మక శక్తిగా క్షత్రియులు వ్యవహరించాలి,,,

నాయకుని లక్షణాలు ప్రతి క్షత్రియని డీఎన్ఎలో ఉంది,,

సమైక్యంగా ఉంటే రాయలసీమలోను క్షత్రియుల సత్తా చాటవచ్చు

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

2లో.





## పత్తి వారి వివాహ మహోత్సవంలో బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో బుధవారం మద్రాస్ రోడ్లో ఉన్న రాజ్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన స్థానిక మండలం లక్ష్మీగారిపల్లి గ్రామానికి చెందిన పత్తి నరసింహులు కుమారుడు హరీష్, హరిప్రియ అను వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు హాజరై నూతన వధూవరులను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

## కోడూరు వారి పెండ్లి రిసెప్షన్‌కు హాజరైన ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బి కమ్మపల్లి గ్రామానికి చెందిన కోడూరు సుగుణ, కోడూరు శంకరయ్య నాయుడు వారి కుమార్తె కె శ్రావణి మహిధర్ చౌదరి వారి వివాహ రిసెప్షన్ రైల్వేకోడూరు చిట్వేల్ రోడ్డు లోని విజయ కన్వెన్షన్ నందు ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ , కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కూటమినేతలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రోడ్లతో అవస్థలు పడుతున్న వాహనదారులు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అధ్వానంగా మారిన రోడ్డులతో ప్రాణాలు పోతున్నాయి.దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తు వదిలి చర్యలు తీసుకోవాలని బివైయస్ నాయకులు కోరారు.మదనపల్లి పట్టణంలో ముఖ్యంగా చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే రోడ్ల దుస్థితిపై బహుజన యువసేన ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి – రామసముద్రం,మదనపల్లి – నిమ్మనపల్లి,బెంగళూరు మార్గాల రోడ్ల మరమ్మత్తులను తక్షణమే మొదలుపెట్టాలన్నారు.ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి.?రోడ్ల దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఎన్నికల సమయంలో ప్రస్తుత ప్రభుత్వం గుంతల లేని రోడ్లు,పాడైపోయిన రోడ్లను లేకుండా చేయడమే,తమ అజెండాగా ప్రజలకు హామీ ఇచ్చింది.కానీ,ఇప్పుడు రోడ్లన్నీ గుంతలమయమై,ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు, నాయకులు ప్రజల ప్రాణాలను లెక్కచేయడం లేదు.రోడ్ల మరమ్మత్తులను తక్షణమే మొదలు పెట్టాలని కోరారు.?ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి.?రోడ్ల దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.రోడ్ల మరమ్మత్తులపై తక్షణమే దృష్టి సారించాలి.నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోతే,బహుజన యువసేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పునీత్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు హరికృష్ణ,వినయ్ కుమార్,శశి కుమార్,సాయి,సాయి కిరణ్,కార్తీక్,లోకేష్,బ్రహ్మ,ఉమామహేశ్వర్, జగదీష్,మనీష్,సంతోష్,యోగి పాల్గొన్నారు.

## మేము తోడుంటాం,,

**(మొదటి పేజీ తరువాయి)**వద్దకు తిప్పించుకోవద్దని, కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా దర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం చెయ్యడం కోసం పెట్టిన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యమా,,అవకాశవాదమా,,

**(మొదటి పేజీ తరువాయి)**పనులు చేసేందుకు మనసు రావడం లేదు. రాష్ట్రంలోని ఉత్తమ స్వచ్ఛ బాలుర సమీకృత వసతి గృహంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి అవార్డు అందుకున్న, ఇక్కడి నాయకులు, అధికారుల నిర్లక్ష్యానికి విద్యార్థులు నేటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. పుల్లంపేట గృహానికి ప్రహరీ గోడ నిర్మించేందుకు,తారు రోడ్డు నుండి హాస్టల్ వరకు రోడ్డు మంజూరైన, మరొక నెల, రెండు నెలల్లో ఆ నిధులు వృధా అయ్యే అవకాశం ఉన్న నేటికీ టెండర్లు పిలవకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే మరి ఇదే అధికారుల నిర్లక్ష్యమా లేక అవకాశవాదమా లేక మరెవరైనా టెండర్లను పిలవకుండా అడ్డుకుంటున్నారా అనే అనుమానాలు ప్రజల నుండి వస్తున్నాయి. నిధులు లేక అనేక పనులు ఆగిపోతుంటే ఇక్కడ మాత్రం నిధులు ఉన్న టెండర్లు పిలవడానికి అధికారులకు తీరిక లేకుండా పోయింది.





**కావాలనే చేస్తున్నారా?**

కావాలనే అధికారులు ఇలా చేస్తున్నారని అనుమానాలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే కేటాయించిన నిధులు వృధా అయ్యే సమయం దగ్గర పడ్డ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని, మరి నిధులు ఉన్న అధికారుల నిర్లక్ష్యానికి నాయకులు కూడా తోడవడం, కనీసం వచ్చిన నిధులతో ప్రహరీ గోడ రహదారి ఏర్పాటుకు అవకాశం ఉన్న అటువైపు పట్టించుకోకపోవడం చూస్తుంటే ఇది కావాలనే వృధా అయ్యేలా చేసి అవకాశాన్ని చూసి ఎవరూ టెండర్ వేయకుండా చేయాలని ఉద్దేశంతోనే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏ విషయంపై పంచాయతీరాజ్ అధికారులు అడగాలనుకున్న ఆ అధికారి సమాధానం చేస్తే పరిస్థితుల్లో లేరు. అనారోగ్యాన్ని సాగుగా చూపి తప్పించుకుని తిరుగువాడే ధన్యుడు సుమతి అనేలా పంచాయతీరాజ్ డి ఈ వ్యవహారం ఉంది. మరి నిధుల విషయం, పనుల విషయం పై ఫోన్ చేస్తే మాత్రం నేను బిజీ అని చెప్పి ఫోన్ పెట్టేయడం తప్ప ఈ అధికారి చేసేదేమీ ఉండదు.మొత్తానికి అటు నిర్లక్ష్యపు అధికారులు, ఇటు అలసత్వపు నాయకుల పనితీరుకు నిదర్శనంగా పుల్లంపేట బాలుర సమీకృత వసతి గృహం నిలిచింది. మరి ఇప్పటికైనా కళ్ళు తెరిచి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తారో లేక కాసులకు కక్కుర్తి పడి అభివృద్ధిని అడ్డుకుంటారో వేచి చూడాలి,,

## నాయకత్వ లక్షణాలు క్షత్రియుల డీఎన్ఏలోనే ఉంది

**రాజంపేట,మేజర్ న్యూస్:** నాయకత్వ లక్షణాలు క్షత్రియుల డీఎన్ఏ లోనే ఉందని, నవంబర్ 9న జరిగే క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం వనభోజనాల కార్యక్రమంతో రాయలసీమలో క్షత్రియులు నిర్ణయాత్మక శక్తిగా మారేలా ముందుకు రావాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేటలో జరిగిన క్షత్రియుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 9న క్షత్రియ కుటుంబాలు ఆత్మీయంగా కలుసుకునే కార్యక్రమంతోపాటు వనభోజనాల కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో ప్రతి క్షత్రియుడు వారి కుటుంబంతో సహా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఐకమత్యంగా ముందుకు నడిస్తే కోస్తా జిల్లాలలో నిర్ణయాత్మక శక్తిగా ఎదిగినట్లు రాయలసీమలో కూడా క్షత్రియులు బలమైన శక్తిగా ఎదుగుతారని, కావున ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో వనభోజనాల్లో పాల్గొని



క్షత్రియుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.రాజులు రాజకీయంగా గొప్ప సేవలు అందించారని,దేశాలను పాలించిన ఘనత రాజులకు ఉందని, అటువంటివంశంలో పుట్టినవారు రాజకీయంగా బలరా ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. క్షత్రియ కుటుంబ సభ్యులకు పేరుపేరునా ఆహ్వానం పలుకుతున్నామని ప్రతి ఒక్కరూ హాజరై వనభోజన కార్యక్రమాన్ని మన ఐక్యత కార్యక్రమంగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి : చింతల



**కేవి పల్లి మేజర్ న్యూస్:** ఇప్పుడు పడుతున్న వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు మరియు ఆరోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర వైకాపా సభ్యులు చింతల రామచంద్రారెడ్డి చూచించారు. వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ పోల్‌లు, వైర్లు, మోటార్లు, మీటర్లు తాకవద్దు. దుస్తులు బయట ఆరేసేటప్పుడు, ఎలక్ట్రిక్ వైర్లకు దగ్గరగా ఆరేయవద్దు. పొలాల్లో పనిచేస్తున్నప్పుడు కరెంట్ వైర్లు నేలమీద పడి ఉన్నాయేమో చూసుకోండి. నీటితో నిండిన ప్రదేశాల్లో విద్యుత్ లైన్లు ఉన్నాయేమో ముందుగా గమనించండి.చిన్నపిల్లలను, వృద్ధులను విద్యుత్ వైర్ల దగ్గరికి రానివ్వవద్దని తెలిపారు. వర్షాల సమయంలో నీటిని మరిగించి (వేడి చేసి) తాగండి, దాంతో రోగాలు దూరంగా ఉంటాయి.అప్రమత్తంగా ఉండండి సురక్షితంగా ఉండండి , ఆరోగ్యంగా ఉండండి అని మాజీ ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు.

## వాసవి క్లబ్, వనిత క్లబ్ మొదటి కార్యవర్గ సమావేశం







**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు ఆర్యవైశ్య సమాజములో వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ మొట్ట మొదటి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశము నందు ముఖ్యముగా చర్చించదగిన విషయములు చేస్తున్న కార్యక్రమాల వివరములు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు 98% మార్కులు సాధించిన విద్యార్థికి ప్రతిభా అవార్డు క్రింద ఇచ్చిన రూ.10,000/- స్కాలర్షిప్ చెక్కును గాజులపల్లి హరి కుందన కు అందజేయడం జరిగినది.వాసవి కుటుంబ సురక్ష పథకం గురించి కూడా తెలియజేయడం జరిగినది. ముఖ్యముగా వాసవి కుటుంబ సభ్యులకు ఏదైనా సందేహాలు కానీ లేదా క్లబ్ ఇంకా గొప్ప స్థాయికి వెళ్లటానికి, అభ్యున్నతికి సభ్యుల యొక్క అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. కావున మా యొక్క ఆహ్వానాన్ని మన్నించి వాసవి మరియు వనిత క్లబ్ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు హర్షణీయం

**-నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర్**



**కలికిరి మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో పీలేరు ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె. అగస్తీస్వర్ అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఇటీవల ఎమ్మెల్యే అసెంబ్లీలో డయాలసిస్ చేసుకుంటున్న వారి పరిస్థితిని వివరించి సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు స్పందించిన వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ రాష్ట్రంలో ఏడు డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చారు. ఇందులో భాగంగా పీలేరులో రూ, 75లక్షల వ్యయంతో ఒక సెంటర్ ఏర్పాటు కానుంది. ఇక్కడ రోజుకు మూడు సెషన్ల లో రోజుకు 15 మంది కిడ్నీ వ్యాధులున్న వారు రక్తశుద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ విషయం తెలిసిన పీలేరు నియోజకవర్గ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి అభినందలు తెలియజేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేసారు.

## స్కూటరిస్టు మృతికి కారణమైన డ్రైవర్‌కి జైలు శిక్ష

**మదనపల్లి టౌన్ మేజర్ న్యూస్:** మదనపల్లె శానిటరియం వద్ద లారితో ముందు వెళుతున్న బైక్ ను ఢీ కొట్టి, అతని మృతికి కారణమైన నిందితుడికి స్థానిక ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సుభాన్ 15 నెలల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. ఏపీపీ కృష్ణారెడ్డి, డిఎస్పి మహేంద్ర, సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. రాయచోటికి చెందిన మహబూబ్ బాష తన లారీని 2021లో నిర్లక్ష్యంగా నడిపి, మదనపల్లికి చెందిన శ్రీహరి, తరుణ్, ధనుష్ లు వెళుతున్న బైక్ ను ఢీకొన్నాడు. దీంతో శ్రీహరి మృతి చెందడంతో కేసు నమోదు చేసిన అప్పటి తాలూకా పోలీసులు మహబూబ్ బాషాను అరెస్టు చేశారు. కేసు పూర్వాపరాలను విచారించిన పిదప నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయమూర్తి 15నెలల జైలు శిక్ష 1500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలి

## జిల్లా ప్రజలకు సూచించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో మరియు దక్షిణాంధ్ర ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయవలసిందిగా జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి హెూం శాఖ మంత్రివర్యులు అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఈ సందర్భంగా హెూం శాఖ మంత్రివర్యులు అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ, తదితర బలగాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా రహదారులు మరియు భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక మరియు విపత్తుల నిర్వహణ శాఖ తదితర శాఖల అధికారులకు భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. జిల్లాలో వాగులు వంకల దగ్గర ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు మరియు భవనాలు శాఖ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తగిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. సహాయక చర్యలకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను (08561-293006) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**-అనుంపల్లి చెక్పోస్ట్ వద్ద నిరంతర పగడ్బందీ తనిఖీలు చేపట్టాలి**

**-జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి**



**చిట్వేలి మేజన్ న్యూస్:** జిల్లాకు సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిరంతరం పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని పోలీసుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని. బ్రిటిష్ కాలపు పోలీస్ స్టేషన్ కనుక వాటి మరమ్మత్తులు చేపట్టేందుకు కృషి చేస్తామని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కొనుబిల్లి, వెల్లడించారు. బుధవారం, చిట్వేలి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో పారదర్శకత సమర్ధతను పెంచే లక్ష్యంతో యొక్క తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. తనిఖీలలో స్టేషన్ నిర్వహణ రికార్డులు కేసుల పురోగతి మరియు సిబ్బంది సంక్షేమంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. బ్రిటిష్ కాలం నాటి స్టేషన్ కావడంతో మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీసీటీ ఎన్ఎస్ లో అన్ని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నిక్కర్చగా అప్లోడ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నమోదైన కేసుల వివరాలను వేగవంతం చేసి బాధ్యతలకు త్వరతగతిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సాధారణ ప్రజలతో మర్యాదపూర్వకంగా వినయంగా మాట్లాడాలని సిబ్బందికి గట్టిగా సూచించారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ విషయంలో రాజీ పడవద్దని పకడ్బందీగా తనిఖీలు జరగాలన్నారు. సాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. బెల్ట్ షాపులు, గంజాయి, నాటు సారా, పేకాట, కోడిపందాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, వంటి వాటిపై గట్టి నికాయ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ నాథ్ హెగ్డే, చిట్వేలి ఎస్సై నవీన్ బాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో జీవించిన గొప్పవ్యక్తి కామ్రేడ్ ఎం.ఎన్ నాయుడు

**- సిపిఐ ఆధ్వర్యంలో ఎస్టీయు భవన్ నందు సంతాప సభ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎం.ఎన్ నాయుడు సంతాప సభను సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్టియు కార్యాలయం నందు నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయుసి అనుబంధ రైల్వే కార్మిక సంఘంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంతో కలిసి పనిచేసి రైల్వే కార్మికుల కోసం నిరంతరాయంగా పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ ఎం.ఎన్ నాయుడని అన్నారు.రైల్వేలో పదవీ విరమణ తర్వాత మదనపల్లి పట్టణంలో స్థిరపడి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం బలోపేతమవ్వడానికి కృషి చేశాడని,కార్మిక,కర్షక,ప్రజా పోరాటం లో నిత్యం ముందుండి యువతకు పోరాట పాఠాలు నేర్పిన గొప్ప కమ్యునిస్టు నాయకుడు కామ్రేడ్ ఎంఎన్ నాయుడు అని కొనియాడారు. వయసును కూడా లెక్కచేయకుండా పోరాటాల్లో ముందుండి నేటి యువతకి స్ఫూర్తిని నింపిన వ్యక్తి అని, నీతినిజాయితీకి మారుపేరు ఎంఎన్ నాయుడు నిలిచారన్నారు.నేటి యువత ఎంఎన్ నాయుడుని ఆదర్శంగా తీసుకొని,కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కంకణ బుద్ధులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప,బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం శివప్రసాద్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెన్నకేశవులు, బహుజన సేన అధ్యక్షులు శ్రీచందు,ఇస్కాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవి శివకుమార్,ఏపీసిఎల్ సి నాయకులు నాగేశ్వరరావు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ,సిపిఐ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మురళి,మాధవ్,ారెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
గురువారం 23 అక్టోబర్ 2025

# అన్నమాచార్య యూనివర్సిటీలో "ఆవిష్కరణ,పారిశ్రామికత దిశగా" గెస్ట్ లెక్చర్



**రాజంపేట,మేజర్‌న్యూస్** : అన్నమాచార్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంఆధ్వర్యంలో సిఎస్ఇ నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసం "ఆవిష్కరణ మరియు పారిశ్రామికత దిశగా" అనే అంశంపై ఒకరోజు గెస్ట్ లెక్చర్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంవిద్యార్థుల్లోఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించి, పారిశ్రామిక దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల అధికారి కె. కృష్ణ కిషోర్ఎస్‌బిఐ రాజంపేట ప్రధాన జనరల్ మేనేజర్ షైఖ్‌ఫాతిమా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన అతిథి కె. కృష్ణ కిషోర్ విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ,"నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, ఆవిష్కరణల ద్వారా స్వంత అవకాశా లను సృష్టించుకునే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. సాంకేతిక జ్ఞానంతో పాటు పారిశ్రామిక దృష్టి కూడా అవసరం" అని సూచించారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా తపన, పరిశ్రమ స్థాపనపై ఆసక్తిని రేకెత్తించింది. శ్రీమతి షైఖ్ ఫాతిమా మాట్లాడుతూ, "స్టార్ట్‌అప్స్, బ్యాంకింగ్ మద్దతు, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతియువఇంజినీర్‌కు ఎంతో అవసరం. సాంకేతిక విద్యతో పాటు ఆర్థిక అవగాహన ఉంటేనే స్థిరమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది" అని తెలిపారు. ఈ గెస్ట్ లెక్చర్ ద్వారా విద్యార్థులు సాంకేతిక ఆవిష్కరణలను వ్యాపార ఆలోచనలుగా మలచే మార్గాలనుతెలుసుకున్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో పరిశ్రమాభివృద్ధి పట్ల చైతన్యం కలిగించడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి , సిఎస్ఇ విభాగాధిపతి మరియు సిఎస్ఇ విభాగ బోధన సిబ్బంది పాల్గొన్నారు. నిర్వాహకులు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణ, పరిశోధన మరియు పారిశ్రామికతను ప్రోత్సహించడం అన్నమాచార్య యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.





# బట్నాయునిచెరువును పరిశీలించిన డిఎస్పి మహేంద్ర..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని మద్దినాయనిపల్లి సమీపంలో బట్నాయునిచెరువు మరువను బుధవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కును బిల్లి ఆదేశాల మదనపల్లి డీఎస్పీ మహేంద్ర పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెరువు నిండడంతో పెద్ద ఎత్తునరోడ్డుపైమరవవెళ్తోంది. వాహనదారులు, ప్రజలు మరువ దాటేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు డీఎస్పీ సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎక్కువగా మరవ వెళ్లేటప్పుడు వాహనదారులు సమన్వయంపాటించి రోడ్డు దాటాలని తెలిపారు. అనంతరం ములకలచెరువు పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్లోఉన్నకేసులనుత్వరగాపరిష్కరించాలని సీఐ,ఎస్ఐలకు ఆదేశించారు. డీఎస్పీ వెంట సీఐ వెంకటేశులు ఎస్సై నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల మండల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి

తాహసిల్దార్ పీర్ ముని



**రాజంపేట, మేజర్ న్యూస్:** మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పింఛ ప్రాజెక్టు నుండి అధికారులు దిగువకు నీటిని వదలడంతో రాజంపే,ట నందలూరు, పెనగలూరు మండల రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. బాలరాజు పల్లె ఏటి వద్ద నీరు ఎక్కువగా ప్రవహిస్తుండడంతో ఎవరూ నదిలోకి వెళ్లకుండా రాజంపేట రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు బందో బస్తు నిర్వహిస్తున్నారు. రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీ ఆదేశాల మేరకు వి ఆర్ ఓ రమణ రావు, పోలీస్ సిబ్బంది రవి తదితరులు ఏటి వద్ద పహారాకాస్తున్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలు

– యు.ఎస్.ఏ ఎమర్జింగ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం ప్రతినిధుల ప్రశంసలు




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)ను బుధవారం యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని ఎమర్జింగ్‌టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం (యుఈటీ) నుండి విశిష్ట ప్రతినిధులు సందర్శించారు. ప్రముఖులలో యూనివర్శిటీ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ సి.ఈ.ఓ ప్రసాద్ మావుదురి మరియు విద్యా మరియు కార్పొరేట్ అలయన్స్ అసోసియేట్ వైస్ ఛాన్సలర్ చంద్ర దశక సందర్శించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విద్యా భాగస్వామ్యాలు, పరిశోధన కార్యక్రమాలు,అధ్యాపక మార్పిడి కార్యక్రమాలు మరియు విద్యార్థుల అభివృద్ధి అవకాశాలు వంటి పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో సంభావ్య సహకారాలను అన్వేషించడం ఈ సందర్శన ముఖ్య లక్ష్యమని డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన మరియు అధ్యాపకులతో ఇంటరాక్షన్ సెషన్ ను ఏర్పాటు చేశారు. ఇందులోసి.ఈ.ఓప్రసాద్ మావుదురి మాట్లాడుతూ మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని విద్యా మౌలిక సదుపాయాలు,వినూత్న బోధనా పద్ధతులు మరియుప్రపంచవిద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉండే పరిశోధన సంస్కృతిని విభాగాధిపతులతో చర్చించారు. ప్రపంచ విద్యా పొత్తులను పెంపొందించడం,సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం విద్యార్థులకు అంతర్జాతీయ అభ్యాస బహిర్గతం పెంచడం కోసం వ్యూహాలను వారితో చర్చించడానికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడిందన్నారు. మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు వారి విలువైన సమయాన్నితమయూనివర్సిటీలో మాకోసం కేటాయించినందుకుకృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్,డీన్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్,డాక్టర్‌నందకుమార్‌తదితరులు పాల్గొన్నారు.

# పింఛ ప్రాజెక్ట్‌ని పర్యవేక్షించిన రూరల్ సిఐ వరప్రసాద్

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం కేవీ పల్లి మండలల సరిహద్దుల ప్రాంతంలో వెలిసిన పింఛ ప్రాజెక్టుకు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను వరద నీరు అధికంగా రావడంతో మూడు రోజుల క్రితం నుంచి పింఛ ప్రాజెక్ట్ గేట్లును ఎత్తి నీరు విడుదల చేయడంతో రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రాజెక్టు దగ్గర నాలుగు గంటలు పోలీసు వారి పహార ఉంటుందని అలాగే ప్రాజెక్టు దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకుంటామని అలాగే ప్రాజెక్టు దిగవ ప్రాంతాన్ని ఉన్న ప్రజలు కూడా అప్రమిత్తంగా ఉండి జాగ్రత్తగా ఉండాలని అంతే కాకుండా ప్రాజెక్టు దగ్గరికి వచ్చిన సందర్శనకు విచ్చేసిన సందర్శకులకు సలహాలు సూచన నుంచి జాగ్రత్తగా ఉండవలసిందిగా నీటికి దూరంగాఉండిసందర్శించాలనిసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పింఛా ప్రాజెక్టు ఏఈఈబినాగేంద్రనాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చారిత్రాత్మక బీటీ కళాశాలకు పూర్వవైభవం తీసుకొద్దాం

▪ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు ▪ అధునాతన కంప్యూటర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి ఉచ్చతర్ యోజన పథకం (పీఎంఉషా) కింద మంజూరైన 70 అధునాతన కంప్యూటర్లను స్థానిక శాసనసభ్యులు సాజహాన్ బాషా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలకు చెందిన విద్యార్థులు మరియు బోధన బోధనేతర సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీ కళాశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నదని ఆ పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులు అధ్యాపకులు బోధనేతర సిబ్బందితో పాటు తమ అందరిపైన ఉన్నదని ఆ పని దిగ్విజయంగా పూర్తి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో వసతులు విద్యా బోధన ఎలా ఉన్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్ కు మ్యాట్,కళాశాల క్యాంపస్లో పదిలైట్లు ఇస్తామని





ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవలే శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారు నిర్వహించిన యువతరంగం పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పతకాలు అందజేశారు. హిందీ వక్తృత్వ పోటీలలో థర్డ్ ప్రైజ్ పొందిన విద్యార్థిని దివ్యవాణి,అలాగే ర్యాలీలో పాల్గొని సెకండ్ ప్రైజ్ పొందిన విద్యార్థి బృందం ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,అధ్యాపకులు డాక్టర్ సిఎస్ శైలజ, డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డితదితరఅధ్యాపకులు ఇంకా బోధనేతర సిబ్బంది పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి దారి చూపండి మహాప్రభో..



### కోనేటివారిపల్లి ప్రజల ఆవేదన..

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం, కోనేటివారిపల్లి గ్రామం, మండల కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉంది. అయితే గ్రామానికి సరైన దారి సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలోకి వచ్చి వెళ్ళేందుకు సరైన రోడ్డు లేక పలు అవస్థలు పడుతున్నామని, రోడ్డు ఏర్పాటు చేసి పుణ్యం కట్టుకోండి మహాప్రభు అంటూ ఎంపీడీవోను బుధవారం గ్రామానికి చెందిన ప్రజలు వినతి పత్రం అందజేశారు.చిన్నపాటి వర్షం పడితే చాలు ఇక గ్రామంలోకి వచ్చిపోయేందుకు ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలో పలు చెరువులు నిండి పొర్లుతున్నాయి. కోనేటివారిపల్లికి ఆనుకొని ఉన్న సోంపల్లి పెద్దచెరువు నుండి మరవపోవడంతో గ్రామంలోకి ఒకసారిగా నీరు చేరాయి దీంతో గ్రామస్తులు పలు ఇబ్బందులు పడ్డారు. కోనేటివారి పల్లికి వెళ్లాలంటే సోంపల్లి మీదగా చెరువు కట్టపై గ్రామానికి వెళ్లాలి. అయితే మట్టి రోడ్డు కావడంతో చిన్నపాటి వర్షం పడితే గ్రామానికి రాకపోకలు ఆగిపోతాయి. ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అనేక పనులపై మండల కేంద్రానికి వచ్చే కోనేటివారిపల్లికి చెందిన గ్రామస్తులు దారి సౌకర్యం లేక పలు ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు రోడ్డులు మరమ్మతులు చేసి తారు రోడ్డు వేయాలని ఇటు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసిన పట్టించు కోకుండా వ్యవహరించడంతో గ్రామస్తులకు ఈ దుస్థితి నెలకొంది. స్పందించిన ఎంపీడీవో పంచా యతీరాజ్ డిఇకి ఫోన్లో సంప్రదించారు. త్వరలో రోడ్డు మరమ్మతులు చేపడతామని ఎంపీడీవో హరి నారాయణ గ్రామ ప్రజలకు తెలిపారు.

# కార్మికులతో కలిసి పుణ్యక్షేత్రాల దర్శనం

### – శివకేశవ హెూటల్ దంపతులు గణేష్, దివ్య

**చిట్వేలి మేజర్ న్యూస్ :** సంవత్సరం పొడుగునా శ్రమిస్తూ దూరప్రాంతాలకు వెళ్లి భగవంతుడి దర్శనం చేసుకోలేని కార్మికులకు శివకేశవ హెూటల్, యజమాని కె గణేష్, దంపతులు వారి దగ్గర పని చేస్తున్న వారిని దీపావళి సందర్భంగా మూడు రోజులపాటు పుణ్యక్షేత్రాల దర్శన భాగ్యాన్ని కార్మికులకు అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్లోని విజయవాడ కనకదుర్గమ్మ, ఆలయం తెలంగాణలోని భద్రాద్రి రామయ్య, కోటప్పకొండ, మంగళగిరి, పానకాల స్వామి, ఆలయాలను దర్శించుకునేందుకు కార్మికుల కుటుంబాలను సైతం ప్రవేట్ బస్సు ను ఏర్పాటు చేసి అందులో కార్మికులకు వంట వార్పు చేసుకుంటూ పుణ్యక్షేత్రాల దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా శివ కేశవ హెూటల్ యజమాని గణేష్ ,మాట్లాడుతూ మన దగ్గర పనిచేసే ప్రతి ఒక్కరూ మన కుటుంబ సభ్యుల భావించి వారి కుటుంబాలను భగవంతుడి వద్దకు తీసుకువెళ్లి దర్శన భాగ్యాన్ని కల్పించిన అదృష్టం మాకు దక్కిం దన్నారు. 20 కుటుంబాల సభ్య లందరినీ తీర్థయాత్రలకు మూడు రోజులపాటు తీసుకెళ్లామ న్నారు. మా సొంత నిధులతో హెూటల్లో పని



చేస్తున్నకార్మికులకుటుంబాలందరినీ తీసుకు వెళ్లడ ంమాకుఎంతోఆనందాన్ని కలిగించిందని ఈసంద ర్భంగాఆయనతెలియజేశారు. ప్రతి కార్మి కుల కుటుంబాలలో సంతోషాన్ని నింపాలని ఆ దేవ దేవుడుఅందరినీ చల్లగా చూడాలని ఆయన ఆకాం క్షించాడు. ఈతీర్థయాత్రలోగణేష్ కుటుంబ సభ్యు లు,కార్మికులకుటుంబసభ్యులు తదితరులు వెళ్లారు.

# కలకడ మండలంలోని చెరువులను పర్యవేక్షించిన ఎంపీడీవో



### – రాకపోలుకు ఎలాంటి సమస్య లేదు – ఎంపీడీవో భాను ప్రకాష్

**కలకడ మేజర్న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్ప డినటువంటి వాయుగుండం వళ్ళ కురుసు న్నటువంటి వర్షాల వల్ల చెరువులకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేదని కలకడ మండలంలో 118 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉన్నాయని వీటిలో 15 ఉన్నాయనిచెరువులు 100 శాతం నీటితో నిండడం జరిగింది. ఈ చెరువులలో కొన్ని చెరువులను సందర్శించడం జరిగింది. కలకడ మండలములో 15 చెరువులు 100 శాతం నీటితో నిండాయి. 75 నుంచి 100 శాతం 23 చెరువులు నిండాయి 50 నుంచి 75 శాతం 25 చెరువులు నిండడం జరిగింది ఈ చెరువులలో కొన్ని ఏ ఈ ఇరిగేషన్ స్వర్ణలత, ఎంపీడీవో, ఏఈపిఆర్ ప్రణ య్, అలాగే సంబంధిత పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్ఏ లు కలిసి విసిట్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈరోజు విజిట్ చేసినచెరువుల్లోముడియంవారి పల్లి లోని కొండ్రెడ్డి చెరువు, నవాబుపేట పెద్ద చెరువు, కదిరాయ చెరువు గ్రామము లోని పెద్ద చెరువు, దిగువ పాలెంలోని నయని గుంట చెరువు విజిట్ చేయ డం జరిగింది. ఈ చెరువులో 100 శాతం నీళ్లు ఉన్నాయి. ప్రస్తుతం కు ఎలాంటి ఇబ్బంది లేదు. రాకపోకలుప్రస్తుతంబాగా ఉన్నాయి అని అన్నారు.

# చిట్వేలి గ్రామపంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ▪ గుంజన నది ఆనుకుని ఉన్న కుటుంబాలు రాత్రిపూట జాగ్రత్త ▪ చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షాలకు చిట్వేలి గ్రామపంచా యతీ సంబంధించిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నదీ ప్రవాహిత ప్రాంతాలు ఆనుకొని ఉన్ననివాసగృహాల వారు జాగ్రత్తలు వహించాలని. చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వెల్లడించారు. బుధవారం, కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గుంజన నది ఆనుకుని ఉన్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాత చిట్వేలి, లో నివాసముంటున్న గుంజల నదిని దృష్టిలో పెట్టుకుని రాత్రిపూట ఇలాగే వర్షం పడితే



ప్రవాహం పెరిగే అవకాశం ఉందని ఎటువంటి సమస్య ఉన్న చిట్వేలి గ్రామపంచాయతీకి తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే బ్రాహ్మణ వీధి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురిచి రాత్రిపూట ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కూడా ఆయన తెలియ జేశారు. అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న గుంజననదికివెళ్లే దారి అక్కడ నివాసాలు ఉంటున్న ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ముఖ్యంగారాత్రిపూట నదీ ప్రవాహం పెరిగినప్పుడు వృద్ధులు చిన్న పిల్లలు వారిని దృష్టిలో పెట్టుకోవా లని ఆయన ప్రజలను కోరారు. ఏ సమయంలో నైనా తాను అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య తలెత్తిన తనకు తెలియచేయాలని ఆయన చిట్వేలి గ్రామపంచాయతీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### ఎంపీడీవో పట్నాయక్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి సచివాలయాల పరిధిలోని సమస్యలపై పంచాయతీల వారీగా ఆరా తీశారు. హౌసింగ్ సమస్యలతో పాటు భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు, తాగునీటి కాలుష్యం, పారిశుధ్యం, దోమల నివారణ, గ్రామీణ వైద్యం తదితర సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రజలకుఅవగాహనకల్పించాలనిసూచించారు.కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుజాత,మండలంలోనిఇంజనీరింగ్అసిస్టెంట్లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



### ఎస్ఐ నరసింహారెడ్డి

**వీరబల్లి, మేజర్న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం ఉద్రుతం కావడంతో భారీ వర్షాలకు మండల ప్రజలు రైతులు అప్ర మత్తంగా ఉండాలని ఎస్సై నర సింహారెడ్డి అన్నారు వాగులు వంకలు పొల్లడం తో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండా లని అన్నారు. బోరు బావుల దగ్గర జాగ్రత్త ఉండాలి గ్రామాలలో మట్టి మిద్దెలో ఉండరాదు విద్యుత్ స్తంభాలు ముట్టరాదు విద్యుత్తు బోర్డు స్విచ్చులు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి రహదారి పక్కల చెరువులు వాగులు వంకలు పోయేటప్పుడు ఏదైనా ప్రమాదం జరుగితే పోలీసుల సహకారం తీసుకోవాలి అత్యవసరం ఉంటేనే బయటికి వెళ్లాలి అని ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.

# సహకార సంఘం పాలకవర్గానికి ముగిసిన నామినేషన్లు

### – నామినేషన్లు దాఖలు చేసిన ఎనిమిది మంది అభ్యర్థులు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి సహకార సంఘం పాలక వర్గానికి నామినేషన్ల పర్వం ముగిసింది.బుధవారం 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి బి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 238 మంది ఓటర్లు ఉన్నారని,ఈ నెల 22వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సొసైటీ కాలనీలోని డివిజన్ సహకార శాఖ కార్యాలయంలో నామి నేషన్లను స్వీకరించడం జరిగిందన్నారు.అదేవిధంగా ఈనెల 23న నామినేషన్ల పరిశీలన చేపట్టి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.24న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామి నేషన్ల ఉపసంహరణ,అదేరోజు సాయంత్రం 5 గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని వివరించారు.29వ తేదీ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠ శాలలోఎన్నికలు జరుగుతాయని,అదేరోజు ఫలితాలు ప్రకటిస్తామన్నారు.30న అధ్యక్షుడు,కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఉంటుందని ఆయన వెల్లడించారు.



## ఒంటిమిట్ట గ్రామంలో వెంటనే పందుల నివారణ చర్యలు తీసుకోవాలి

ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డికి - ముస్లిం మైనార్టీల వినతి పత్రం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట గ్రామంలో. పందుల బెడద ఎక్కువైం దనితమతమ.ఇంటింటిలోపలికి ప్రవేశించి. పిల్లల మీద దాడి చేస్తున్నాయని మా వీధిలో ఎటు చూసినా గుంపులు గుంపులుగా వచ్చి స్వయం విహారం చేస్తున్నాయని.పందులువీధుల్లోచనిపోయినఎడల వాటి గురించి యజమా నులు పట్టించుకోవడంలేదని మా మసీదు ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని వీటి వలన మెదడు వ్యాప్తి. డెంగ్యూ జ్వరాల బారిన పడతారనిగ్రామంలోపందులులేకుండా చేయాలని కోరారు. వెంటనే పందుల నివారణచర్యలుతీసుకోవాలనిఒంటిమిట్టసబ్‌ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డికి ముస్లిం మైనారిటీ కి చెందిన. సత్తార్. పహత్తులు వినతి పత్రం అందజేశారు.

## నదీ పరివాహక ప్రాంతంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ఎస్ ఐ. మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నదులు, కాలువలు, చెరువులు పొంగి ప్రవహి స్తున్నాయి అని మండలం లోని ప్రజలు మరియు పిల్లల తల్లి దండ్రులు గమనించి గమనించి జాగ్రత్తలు వహించాలని ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి సూచనలు జారీచేశారు. మండల నదీ పరివాహక ప్రాంతం అయిన పాటూరు , ఇసుక పల్లి, గొల్లపల్లె , అరుంధతి వాడ, నందలూరు, అడపూరు, టంగుటూరు, పొత్తపి ప్రజలు చెయ్యరు నది లోనికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ఇందుకుగానుపోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అని తెలిపారు. ఇండ్ల దగ్గర పొలాల దగ్గర తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు వాడడం ప్రమాదకరం అని అన్నారు. అలాగే పాత ఇళ్ళు మట్టి మిద్దెలు కూలడానికి/ పడిపోవడానికి అవకాశం ఉందని అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లల్లో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గర్లోని సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని తెలిపారు. ఏమైనా పోలీసు సహాయార్థం అవసరం అయితే 9121100583/112/100 నెంబర్ లను సంప్రదించగలరు అని అన్నారు

## రైల్వేకోడూరు వర్షాకాల ప్రభావం వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైల్వేకోడూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభు త్వాధికారులు తెలిపారు. వాగులు వంకలు చెరువులు నదులు భారీ వర్షాల కారణంగా ప్రవహించే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటికి ఎవరు రావద్దని తెలిపారు. అధికారుల సూచన మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు ముఖ్యంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ తీగల కింద, చెట్ల కింద నిలబడడం ప్రమాదకరమని వారు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధించిన అధికారులకు తెలపాలని ఆయన అన్నారు. కడప ఉమ్మడి జిల్లాల్లో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా విపత్తు జరిగితే సహాయ కార్యక్ర మంలో ప్రభుత్వ అధికారులు ప్రజలు అందరూ పాల్గొనాలని అన్నారు.



# నిండుకుండలా మారిన ఎల్లమ్మ రాజు చెరువు

▪ భారీ వర్షాలు కురిస్తే పొంగేందుకు సిద్ధంగా ఉన్న అలుగు ▪ గుండాలకోన ఏరు శ్యామకోన పారుతున్న వంకలు





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిట్వేలి మండల వ్యాప్తంగా ఉన్న వంకలు, వాగులు, సాగేందుకు సిద్ధంగా ఉన్నాయి. బుధవారం, తెల్లవారుజాము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి కడప జిల్లాలో రెండవదిగా పిలవబడే అతిపెద్ద ఎల్లమ్మరాజు చెరువు అలుగు పొళ్లేం దుకు సిద్ధంగా ఉంది. ఇదే విధంగా రేపు కూడా కురిస్తే నిండుకుండలా చెరువు నుండి అలుగు పొల్లుతుంది. అలుగు పొల్లిన నీరు సాగే అలిగేరు వంక ఉధృతంగా సాగుతుంది. చెరువు అలుగు నీళ్ళుమండలంలోనిచాలాప్రాంతాలకు చేరుతాయి. చెరువులు నిండినప్పుడు వర్షాలు వచ్చినప్పుడు ముఖ్యంగా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, చెరువుల వద్ద వంకల వద్ద వారి వారి సిబ్బందితో గట్టి ఏర్పాటు చేయాలి ప్రజలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కూడా ఉంది. ఇలాగే కురిస్తే వాగులు వంకలు పొల్లు ఎందుకు అడవుల్లో కురుస్తున్న వర్షాల దెబ్బకు చిట్వేలిలో ఉన్న గుంజన నది కూడా ప్రస్తుతానికి పల్లగా సాగుతుంది. వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మండలంలో ఉన్న చెరువుల పైన వంకల పైన ప్రత్యేక దృష్టి అధికారులు ఏ మాత్రం చూస్తారో వేచి చూడాలి. ప్రజలను రైతులను అప్రమత్తం చేయవలసిన ఆ రెండు శాఖలు ఎక్కడా కనపడ లేదని ముఖ్యంగా చెరువుల వద్ద ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కచ్చితంగా బాధ్యతలు వహించాలి. చెరువుల కట్ట నాణ్యత వాటిని క్షుణ్ణంగా పరిశీ లించాలి.అసలు ఆ ఇరిగేషన్ అధికారులు ఉన్నారా లేదా అన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఉంది ఇరిగేషన్ అధికారుల తీరు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఒకవైపు వర్ష ప్రభావం పైన మండలాల అధికారులకు చెబుతున్న ఇక్కడ మాత్రం అటువంటి పరిస్థితులు కనబడలేదని విమర్శలు గుంపుమంటున్నాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న 21గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామాల వద్ద కుంటలు, వాగులు, వంకలు, ఉన్నాయి. వాటి పనితీరును పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు పరి శీలించి అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలి. కొద్దిసేపు వర్షం పడితే చాలు కరెంటు కట్ చేస్తున్నారు. చిట్వేలి పట్టణంలో ఇలా జరుగుతుంటే మారుమూల ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలు రాత్రిపూట ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు. గమనించే వారే లేకపోయారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రిపూట కరెంటు పోవడం ఇబ్బందికరంగా మారిందని ఒకవైపు వర్షం కురుస్తున్న మరోవైపు కరెంటు లేకపోవడం బాధాకరమని ప్రజలు గ్రామాలలో ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది. చెరువులు వంకలు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు అండగా నిలవాల్సిన ఆ సంబంధిత శాఖలు చొరవ చూపి ప్రజలకు అండగా నిలవాలని చిట్వేలి మండల ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను కోరారు.

## చెరువులు వంకలను పరిశీలించిన ఎంపీడీవో శ్రీనివాసులు



**చిట్వేలు,మేజర్‌న్యూస్ :** ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పిడుగులు పడే ప్రదేశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చెరువులను వంకలను గుంజన నదిని ఇవన్నీ ఉన్న చోట నివాసాలు ఉంటున్న ప్రజలను పరిశీలించి నదీ ప్రవాహం ఎక్కువ ఉన్నచోట నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంపై కూడా చొరవ చూపడం జరుగుతుందని చిట్వేలి ఎంపీడీవో శ్రీనివాసులు, వెల్లడించారు. బుధవారం, భారీగా కురుస్తున్న వర్షాలు దృష్టిలో పెట్టుకొని చిట్వేలి మండలంలోని ఎల్లమ్మరాజు చెరువు, గుంజన నది, మైలపల్లి రాచపల్లి వద్ద ఉన్న అలిగేరు వంక వాటి పరిస్థితులను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అందరూ జాగ్రత్త వహించా లని విద్యుత్ స్థంభాలు వద్దకు వెళ్లరాదని పిడు గులు పడే ప్రదేశాన్ని గమనించి సురక్షిత ప్రదేశం లో ప్రజలు ఉండాలని సూచించారు. ప్రవాహిత ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రజలకు అందుబాటులో మండల పరిషత్ కార్యాల యంలో అధికారులు అందుబాటులో ఉంటారని ఎక్కడ ఎటువంటి ఘటన చోటు చేసుకున్న వెంటనే సమాచారాన్ని అందించాలని ఆయన ప్రజలను కోరారు. తుమ్మకొండ, నగిరిపాడు, గ్రామపంచా యతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 25వ తేదీ వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఆహార సంబంధి త ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు ఇచ్చారు ఎప్పటికప్పుడు సమాచారాన్ని కంట్రోల్ కేంద్రానికి తెలపాలన్నారు. అవసరమైతే యంత్రా లు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణ, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, సునీల్ కుమార్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యరంగంలో పీలేరు ముందడుగు

- డయాలసిస్ సెంటర్ మంజూరు పట్ల హర్షం

**పీలేరు మేజర్‌న్యూస్ :**
పీలేరుపట్టణంలో డయా లసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం లభించడం పీలేరు ప్రజలకు ఎంతో సంతోష కరమైన మరియు చారిత్రాత్మక పరిణామమని పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృషి ఫలితంగానే ఈ ప్రాజెక్టు మంజూరు సాధ్యమైందని పేర్కొన్నారు. ఆయన తెలిపారు, "నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా పీలేరు పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెర వేర్చడం పట్ల మేమందరం ఆనందంగా ఉన్నాం. ఆ హామీ నిజం కావడం పీలేరు ప్రజలకు ఉపశ మనం కలిగించే విషయం," అని అన్నారు.ఇంకా పురం రామ్మూర్తి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ కాలంలోనే పీలేరు నియో జకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. "నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీ యమని" అన్నారు.పీలేరు పట్టణం భౌగోళికంగా తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, రాయచోటి పట్టణాల మధ్య ఉండడం వల్ల డయాలసిస్ సెంటర్ ఇక్కడ ఏర్పాటు కావడం ద్వారాసుమారు 10 మండలాల కిడ్నీ వ్యాధిగ్రస్తులు తక్షణ వైద్య సేవలను సులభంగా పొందగలరని చెప్పారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఇలాంటి వైద్య సదుపాయం లేకపోవడంతో రోగులు తిరుపతి లేదా చిత్తూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు."ఈ సెంటర్ ప్రారంభం కావడం వల్ల పీలేరు నియోజకవర్గ ప్రజలకే కాకుండా, తిరుపతి జిల్లాలోని కొన్ని మండలాలకు, చిత్తూరు మరియు అన్నమయ్య జిల్లాలకు చెందిన రోగులకు కూడా మేలు కలుగుతుంది. ఇది వైద్య రంగంలో పీలేరు ప్రాంతా నికి ఒక పెద్ద ముందడుగు," అని రామ్మూర్తి అన్నారు.అలాగే, నల్లారి కుటుంబం ఎప్పుడూ ప్రజాసేవలో ముందుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. "గతంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోదరుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు ప్రాంతానికి పునాది స్థాయిలో అభివృద్ధి పథకాలు తీసుకువచ్చారు. ఇప్పుడు అదే అభివృద్ధి దిశలో కిషోర్ కుమార్ రెడ్డిఅడుగులు వేస్తున్నారు," అని ఆయన అన్నారు.చివరిగా, ఈ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం సహకరిం చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌లకుఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."పీలేరు ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇది ఒక ముఖ్యమైన అడుగు. భవిష్యత్తులో కూడా పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతాయని మేము ఆశిస్తున్నాం," అని పురం రామ్మూర్తి పేర్కొన్నారు.

# టమోటో రైతుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

■ టమోటోకు గిట్టుబాటు ధర,సౌకర్యాల కల్పన మనబాధ్యత ■ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రైతుల సమస్యలను తెలుసుకోవడానికి మండి యజమానులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. బుధవారం మదనపల్లి పట్టణం,స్థానిక నీరుగట్టువారిపల్లిలో గల టమోటో మార్కెట్ యార్డ్ నందు జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డులో నెలకొన్న అన్ని సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రేట్లు,జాక్ పాట్,ట్రాఫిక్, క్రెట్స్,సాయంత్రం మార్కెట్ అంశాలపైన కూలం కుషంగా మాట్లాడటం జరిగిందని తెలిపారు. వాటిని అన్నింటిని పరిష్కారం చేస్తామని పేర్కొ న్నారు.ప్రస్తుతం కొలువుదీరిన మార్కెట్ యార్డ్ పాలక మండలి మంచి పాలన అందించి,మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల సమస్యల పరిష్కారం పట్ల బాధ్యతగా సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనేరైతే రారాజు అనే విధంగా రైతులు,మండి యజమానులు,కమిషన్ ఎజెంట్లతో కలిపి సమా వేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు.రైతులకు నష్టం కలగకుండా జాక్ పాట్ పాట్ పై స్పష్టంగా నిర్ణయం తీసుకోవాలి,ఆ బాధ్యత మీపైనే ఉందన్నారు. పాలకులు వస్తారు ఐదేళ్లు వుంటారు, పోతారు, అయితే రైతులు మాత్రం నమ్మితే ఏళ్లతరబడి నమ్మిన మార్కెట్‌కు కాయలు తీసుకువస్తారు. నమ్మకంతో వ్యాపారం సాగాలి, పిర్యాదులు లేకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. త్వరలోనే కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం తేదీని ప్రకటించి అందరం సమన్వయంతో కలిసి పనిచేస్తూ మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ పాలకమండలి అధ్యక్షులు జంగాల శివరాం రాయల్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కమిటీ సభ్యులు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులుముసలికుంటనాగయ్య ఖాసీం, టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మార్కెట్ యార్డ్ కార్యదర్శిజగదీష్,డైరెక్టర్లుచల్లానరసింహులు, సుబ్రహ్మణ్యంరెడ్డి,శ్యామలమ్మ,జెసిబి వేణు, బోనాసి జాన్ బాబు,రెడ్డి రాయల్,చల్లా చలపతి, కమీషనర్ మండిఏజెంట్లు,కార్యాలయంసిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్లకు డ్యూటీ రోస్టర్లు మార్చండి

అజమాయిషీ చేస్తున్న వారిని నివారించండి

ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి ప్రతి మూడు నెలలకొకసారి డ్యూటీ రోస్టర్లు మార్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్ లు డిమాండ్ చేశారు.బుధవారం జూనియర్ అసిస్టెంట్ల సమస్యలనుపరిష్కరించాలనికోరుతూఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్.ఎం.ఓ, ఏఓతో ఏఐటీయూసీ నాయకులు,జూనియర్ అసిస్టెంట్లతో కలిసి చర్చలు జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా డ్యూటీ రోస్టర్లు మార్చకపోవడంతో తోటి జూనియర్ అసిస్టెంట్ సాయి ప్రసాద్, లోకేశ్వర పరిపాలన విషయంలో అజమాయిషీ చేస్తున్నారని ఆరోపించారు. తోటీమహిళాజూనియర్అసిస్టెంట్‌పైదురుసుగా ప్రవర్తించారని,ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.డి అడక్షన్ సెక్షనులో పనిచేస్తున్న లోకేష్ సదరన్ సెక్షన్ లో పనిచేస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని కావున లోకేష్ ను తిరిగి డి అడెక్షన్ సెక్షనులోకి బదిలీ చేయాలని కోరారు.నవంబరులో డ్యూటీ రోస్టర్ మారుస్తామని అధికారులు చెప్పిన ప్రకారం అమలు చేయాలన్నారు. అదేవిధంగా మహిళా జూనియర్అసిస్టెంట్లకుభద్రతకల్పించాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గజపతి,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యలయాల్లో తక్షణమే మరుగుదొడ్లు నిర్మించాలి

■ బీవైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్ డిమాండ్ ■ మునిసిపల్ కమిషనరుకు వినతిపత్రం అందజేత



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం,సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మరియు ట్రెజరీ కార్యాలయాపు ఆవరణాలలో మరుగుదొడ్లు (టాయిలెట్లు) లేకపోవడంతో మహిళలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే మరుగుదొడ్లను నిర్మించాలని కోరుతూ (బహుజన యువసేన) అధ్యక్షుడు పునీత్ కుమార్ బుధవారం మదనపల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు, మహిళలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ,స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు.అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగానే మరుగుదొడ్ల నిర్మాణం జరగడం లేదని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా పట్టణంలోకొన్నిచోట్లఉన్న ప్రభుత్వ మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించకుండా మున్సిపాలిటీ నిర్ణయించిన రుసుము కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్రభుత్వ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని,అధిక వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు జిలాని బాషా, ఆది,వినయ్,శశికుమార్,బ్రహ్మ,కర్ణ,నజీర్ బాషా, మనీష్,సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు మండల సర్వసభ్య సమావేశం..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల సర్వసభ్య సమావేశం నేడు (గురువారం) ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హరినారాయణ తెలిపారు. మండల ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొంటున్నట్లుతెలిపారు.ఈసమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించి, పరిష్కారాలు చూపేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు

■ వ్యక్తిగత హత్యలను రాజకీయ రంగుపులమడం సిగ్గుచేటు ■ హత్యా రాజకీయాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదు ■ ఆర్.జె.వెంకటేష్,శ్రీరామ రామాంజనేయులు స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.బుధవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల నెల్లూరు జిల్లా కందుకూరు వద్ద ఇద్దరు స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీ విషయంలో రూ.3 లక్షలు తేడా వచ్చిందనే ఉద్దేశ్యంతో తిరుమల శెట్టి లక్ష్మయ్య నాయుడు అనే వ్యక్తిని హరిశ్చంద్ర ప్రసాద్ అనే వ్యక్తి కారుతో దారుణంగా హత్య చేశాడన్నారు.ఈ హత్యను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఖండించారని, తెలుగుదేశం పార్టీ సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించిందన్నారు.అయితే ఈ ఘటనకు వైసీపీ నాయకులు రాజకీయ రంగు పులుముతున్నారని,కులాల మధ్య కుంపట్లు పెట్టేందుకు ఎంపర్లాడుతున్నారు.చనిపోయినటువంటి వ్యక్తి కాపు కులానికి చెందిన వ్యక్తి కాగా హత్య చేసిన వ్యక్తి కమ్మ కులానికి చెందిన వాడన్నారు.ఈ ఘటనపై పోలీసులు సకాలంలో స్పందించి హత్య చేసిన హరిశ్చంద్ర ప్రసాద్,ఆయన తండ్రిని వెంటనే అరెస్టు చేశారు.దీంతో చట్టం తన పని తాను చేసుకుపోయిందన్నారు.అయితే కొంతమంది వైసిపి నాయకులు ముఖ్యంగాపేర్నినాని,దాసరిరాము,జక్కంపూడి రామ్మోహన్ రావు,అంబటి రాంబాబులు ఈ ఘటనను భూతద్దంలో చూపిస్తూ రాష్ట్రంలో రెండు కులాలు మధ్య (కాపు,కమ్మ) ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడిపై రుద్దుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శిం చారు.వాస్తవానికి హరిశ్చంద్ర ప్రసాద్ యాదవ కులంలో వివాహం చేసుకున్నారని ఆయన కమ్మ సామాజిక వర్గానికి ప్రతినిధి కాదని ,చనిపోయిన వ్యక్తి కాపు సామాజిక వర్గానికి ప్రతినిధి కాదని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఇందులోకి లాగి కాపు సామాజిక వర్గాన్ని కూటమి నుండి దూరం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు.ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో 15 సంవత్సరాలపాటు ఏపీలో కూటమి ప్రభుత్వం టిడిపి-జనసేన మైత్రితో కొనసాగు తుందని తెలియజేశారని,అప్పటి నుండి వైసిపి నాయ కులకు దిగులు పట్టుకుందన్నారు.వాస్తవానికి టిడిపి-జనసేన కార్య కర్తలు ఐకమత్యంగానే ముందుకు సాగుతు న్నారని, వైసిపి కుట్రలను రాష్ట్ర ప్రజలు గమని స్తున్నారని వారి కుట్రలను తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ కందుకూరులో జరిగిన ఘటన దురదృష్టకరమని, ఇటు వంటిఘటనలుప్రజాస్వామ్యానికి మంచిది కాద న్నారు. అయితే వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యలను రాజకీయాలకు ముడిపెట్టడం వైకాపా నాయకులకే చెల్లిం దన్నారు. ముఖ్యంగా కూటమి పాలనలు హత్య రాజకీయా లకుతావులేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌సారధ్యంలోరాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో పయని స్తోందన్నారు. కమ్మ-కాపులమధ్య చిచ్చుపెట్టిరాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్న వైసిపి కుట్రలనుసాగనివ్వమనిహెచ్చరించారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మరో 15 ఏళ్ల పాటు టిడిపి-జనసేనభాగస్వామ్యంతోఏపీఅభివృద్ధిలో అగ్రపథాననిలవాలనిఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్‌బాషా, బాలప్పగారిరమణ,నరసింహారెడ్డి,మాజీ సర్ప ంచ్ రాజన్న, రామచంద్రనాయుడు,విద్యాసాగర్,పిల్లిరవి,శివకృష్ణ, వంశీ,గంగాధర్‌నాయుడుకూటమినాయకులు పాల్గొన్నారు.

# పిపిపి విధానం,ప్రయివేటీకరణపై ప్రజలు ఉద్యమించాలి




▪ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పిలుపు ▪ బొమ్మనచెరువులో రచ్చబండ,కోటి సంతకాల సేకరణకు శ్రీకారం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలకు మధ్య వ్యత్యాసం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి,ప్రయివేటు దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పిలుపునిచ్చారు.మదనపల్లె మండలం బొమ్మనచెరువు, మాలేపాడు పంచాయతీలలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైసీపీ మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో బుధవారం 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన నిస్సార్ అహమ్మదుకు ఘనంగా స్వాగతం పలికారు.అలాగే మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముద్రించిన పాంప్లెటును,సంతకాల సేకరణ ఫారాన్ని ఆవిష్కరించి నిస్సార్‌అహమ్మద్‌మొదటిసంతకంచేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు విజనరీ పేరుతో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఉచిత విద్య,వైద్యం అందించాలని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,ఉన్నత ఆశయానికి గండి కొడుతున్న కూటమి సర్కారు వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించినిలదీస్తామనిఆయన స్పష్టం చేశారు. సేకరించిన కోటి సంతకాల ఫారాలను గవర్నర్ కు అందజేస్తామని, కూటమి ప్రభుత్వ మెడలు వంచి తీరుతామన్నారు.మరో మూడున్నరేళ్లు ఓపిక పడితే తమ ప్రభుత్వం వస్తుందని ప్రైవేట్ పరం చేసిన మెడికల్ కళాశాలలను తిరిగి ప్రభుత్వం మెడికల్ కళాశాలగా మార్చడం ఖాయమన్న తమ అధినేత జగన్ చెప్పిన మాటలను మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.ఏడాదిన్నర కాలంలో తెచ్చిన రూ.లక్షల కోట్లు అప్పులు ఏంచేశారని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. జగనన్నకు మంచి పేరు వస్తుందనే కక్షతోనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కుట్ర పూరితంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగిస్తు న్నారని విమర్శించారు.అక్టోబర్ 10 నుంచి నవంబరు 22 వరకు గ్రామ,వార్డు స్థాయిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి,సూపర్‌సిక్స్ పేరుతో చంద్రబాబు చేసిన మోసాన్ని కూడా యావత్ ప్రజానీకానికి క్షుణ్ణంగా వివరి స్తామని పేర్కొన్నారు.ప్రయివేటు విధానంలో ప్రజలకు జరిగే అన్యాయాన్ని వివరించి,చైతన్య పరచడం జరిగింది.కార్యక్రమంలోమాజీఎమ్మెల్సీ నరేష్‌కు మార్‌రెడ్డి, జడ్పీటీసీఉదయ్‌కుమార్,వెలుగు చంద్ర, దండుకరుణాకర్‌రెడ్డి,షేక్ ఇర్ఫాన్, గణేష్,మహేష్ కొత్తపల్లె, చిప్పిలిమల్లికార్జునరెడ్డి,ఆనంద్‌రెడ్డి, మల్లికార్జున,నర్సింహులు, చలపతి,కాడిరామచంద్రారెడ్డి,గంగుల్‌నాయుడులు పాల్గొన్నారు.



# వైఎస్‌ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని వైఎస్‌ఆర్సీపీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి . ఈ కార్యక్రమం నకు అన్నమయ్య జిల్లా పార్లమెంటు పరిశీలకులు మేయర్ సురేష్ బాబు నందలూరు మండలం ఎంపీపీ మేడా విజయ్ భాస్కర్ రెడ్డి తో పాటు వైఎస్‌ఆర్సీపీ నందలూరు మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి హాజరు కావడం జరిగింది.ప్రభుత్వం నిధులతో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ ఇంటింటికి అవగాహన కల్పించడానికి కరపత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి.28వ తేదీన రాజంపేట పట్టణంలో వైఎస్‌ఆర్సీపీ శ్రేణులతో వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ పై నిరసనగా భారీ ర్యాలీ చేపట్టనున్నామని తెలిపిన



ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి.. ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేస్తే తిరిగి జగనన్న ప్రభుత్వం రాగానే ప్రభుత్వానికి అప్పజెబుతాం అని ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి చెప్పడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఎన్నో అపద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నీరుగారుస్తూ ప్రజలను మోసం చేసి, ప్రభుత్వ ఆస్తులను వారి అనుయాయులకు దారాదత్తం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే వీటన్నిటిని కూడా మళ్లీ స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని చెప్పడంజరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్ యాదవ్, పాటూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపిటిసిసుభహాన్, ప్రభాకర్, గుండు మల్లికార్జున రెడ్డి, రాజశేఖరరెడ్డి, విజేయుడు, భాస్కర్ యాదవ్, గంగినాయుడు, హర్షవర్ధన్‌రెడ్డి,షావల్లి,మస్తాన్, కలామ్, జగదీశ్వర్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్బు, నాగేశ్వర్ రెడ్డి, నరసింహ రెడ్డి, చంద్ర, నరసారెడ్డి, శంకర,కడపహరి,నాగి వెంకటసుబ్బయ్య, నవాబ్, షాజహాన్, గోల్డ్ మస్తాన్, లేబక వెంకటరమణ, శివనరహరి, మోడపోతుల సుధాకర్, కాకి చంద్ర, రెడ్డయ్య, పనతల గంగయ్య, సుధ, మాబాషా, పుత్త శంకర్, గాడి సుబ్బారెడ్డి , సుబ్రహ్మణ్యం రెడ్డి ,ముమ్మాడిశెట్టిసుధా,ఎముక దుర్గయ్య, ఆదినారాయణ,బ్యాంకునారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# పికేయం - ఉడా సెక్రెటరీగా పి.ఆర్ మనోహర్ నియామకం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పికేయం - ఉడా (పలమనేరు, కుప్పం, మదనపల్లి) అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సెక్రటరీగా పి.ఆర్ మనోహర్ నియమితులయ్యారు.బుధవారం ఉడా సెక్రెటరీగా మనోహరను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం ఈయన మదనపల్లి మున్సిపల్‌మేనేజర్ గా పనిచేస్తున్నారు.గత పదిరోజుల కిందట ఈయనకు మున్సిపల్ కమిషనరుగా పదోన్నతి లభించిన విషయం విదితమే.గతంలో మనోహర్ పుంగనూరు, రాయచోటి, కదిరి మున్సిపాలిటీల్లో వివిధ హెూదాలో పనిచేశారు.ఆ తర్వాత బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరుగా పని చేశారు.బదిలీపై మదనపల్లి మున్సిపాలిటీ మేనేజరుగా గత తొమ్మిది నెలల కిందట వచ్చారు.కమిషనరుగా పదోన్నతి రావడంతో పికేయం ఉడా సెక్రటరీగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా పికేఎం చైర్మన్ బిఆర్ సురేష్ బాబును మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు.కుప్పం,పలమనేరు పుంగనూరు, మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో (ఉడా) పరిధిలో వచ్చే అభివృద్ధి కార్యక్రమాల్లో ఈయన కీలకంగా వ్యవహరించనున్నారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని పలువురు,అధికారులు ప్రజాప్రతినిధులు మనోహరకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# పీలేరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం




రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బాబు రెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గ, పరిసర ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అధికార ప్రతినిధి, పీలేరు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబురెడ్డి, ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర పేర్కొన్నారు.పీలేరులో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో రోగులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకోవడం కష్టంగా మారిందని దాంతో శాసనసభ్యులు కిషోర్ కుమార్ రెడ్డి ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పలుమార్లు ప్రభుత్వాన్ని విన్నవించి,అసెంబ్లీలో కూడా మాట్లాడటం జరిగిందని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే పీలేరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరగనుందని, పీలేరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్న ఎమ్మెల్యే కు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ డా : చంద్రశేఖర్, ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలు తెలిపారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ గారిని కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

# ఘనంగా ధ్వజారెడ్డికి స్వాగతం పలికిన కువైట్ ఎన్‌ఆర్‌ఐ సంఘం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డికి కువైట్ ఎన్‌ఆర్‌ఐ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఇందులో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన మమ్మిడి బాలిరెడ్డి, సయ్యద్ మహమ్మద్ మహేశ్వర రెడ్డి అంకన్నగారి మధుసూదన్ రెడ్డి రామిరెడ్డి తదితర బృందం పూలబుకేలతో ఆహ్వానిస్తూ వారి స్థానికేతర సమస్యలు గురించి వివరించారు.ఆయన 24న జరగనున్న ఏ1 అరబీ స్ట్రోర్స్ కువైట్‌లో తెలుగు కళాసమితి వారు ఆహ్వానమనుసరించి కువైట్ దేశానికి వచ్చినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ మన వారందరూ నన్ను ఇంత ఆప్యాయంగా పలకరించి నందుకు మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.మీరు ఏ విషయం మీద నైనా ఫోన్ లో గానీ, డైరెక్టుగా గాని నన్ను కలవచ్చునని నేను మీకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.



# రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ..

పనితీరులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి - ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, కేసుల పరిశీలన, సిబ్బందిపనితీరు,పరిసరాలపరిశుభ్రతను సమీక్షించి పలు సూచనలు చేశారు.ఎస్పీ మాట్లాడుతూ' 'పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరగా న్యాయం అందించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా వ్యవహరించి, పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెంచాలి," అన్నారు. అలాగే నేరాల విచారణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచాలని, గస్తీ చర్యలను బలోపేతం చేయాలని, ఫిర్యాదులను ఆలస్యంలేకుండానమోదు చేయాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై



శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సమస్యలను ఆలకించి తక్షణ సహాయం అందించడమే పోలీస్ విధి అని గుర్తు చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ, కొన్ని మార్పులపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ , సీఐ నాగార్జున, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏసే ఖాసీం, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.